మనుష్యులకు మించిన దేవుళ్ళు

నేపాలు రాజ్యమునకేగినవారు గోసైన్ థాన్, ముక్తినాథక్షేత్రములు దర్శింపకుండ నుండజాలరు. గోసైన్ థాన్ ఖాట్మండూనగరమునకు కుమారముగా హిమాలయపర్వతములలోనున్నది. ఇచట నొక కొలను, దానిలో నొక విగ్రహము గలవు. ఈ బండలోనే ఆదినారాయణుడు శేషశయ్యపైపవళించియున్నాడని ప్రజలనమ్మకము. ఈ కోలను [illegible] మున్నొకనాడు సదాశివుడు [illegible] హిమాలయమునకు [illegible] తన త్రిశూలముతో [illegible] జేసెననియు, అమూడురంధ్రములనుండియు [illegible] ప్రవాహము [illegible] అని చెప్పెదరు. అందువలననే ఈ క్షేత్రసమీపమునగల నదికి త్రిశూలగండకియని పేరువచ్చియుండెనందురు.

ముక్తినాథము [illegible] హిందూ [illegible]. ముక్తినాథక్షేత్రము దర్శించువారి పాపములుమించి ముక్తి లభ్యమగునని వారి [illegible]. ఈ క్షేత్రము [illegible] సమీపమునందున్నది.

అందువలననే నేపాళదేశము [illegible] దేవాలయములనియు, మనుష్యులెందరో దేవతలందరని యు చెప్పుమాట యథార్థమేయగుచున్నది.

—ప్రజామిత్ర

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-8-0
సంఘోద్ధరణ	0-8-0
కర్నూలురాజ వంశావళి	0-4-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చాదమయారు	0-?-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-3-0
కార్డు కుబాలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

నోటు:—హిందువులపండుగల ప్రతులు ఖర్చైపోయినవి.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy

గొల్లెపల్లి, మునుపటిరోజు సాయంత్రము ఫ. ౧౧—౧౨ వే ళ సమయమందు పటేలుగారి యింటియొక్క పైస్థలము పెద్దబం డిపోతూమున్న కొనిపోయి పీరీలముందట సాలావలో వేసి ద హింపచేసిరి. పాపమాతని బండిపట్టు తెచ్చిరనవి. ప్రద యముననే అతని కుర్చ్యాలొఖ్యో అని మొత్తుకొనుచుపోయి మంత రంబాని, నైజాం పోలీసు ఆన గాంగారవద్ద తనకుపగగాయు న్న మరొక పురిసిల్లి రామలింగము సాహెబ్ కృపై అనుమాన ము తెప్పి పొత్యముయిచ్చెదనని పైమంతఖాను సాహెబ్ గారికి ద రఖాస్తుపెట్టుకొని చ ౨—౩ రోజు తీసుకవచ్చెను. కొనిసా క్ష్యమునకు దానంయున చేయుకృషియెల్ల వృథాయయి విఫల మనోరథుడాయను. పైమంతఖాను సాహెబ్ గారు తుంటరీలను ప ట్టుకొనుటకు బహుప్రయత్నము చేసిరి కొనియెంతమాత్రము పాదాలంట లేనందున తిరిగి చ ౧—౨ తేదిన ముస్తఖీను సా హెబ్ గతసం॥ కూడ యిటేకోవటి యింటిముందట యిదేవిధ ముజర్గెను.

మొగుళ్ల చెరువు మరామతు

(ఒకవిలేఖరి)

పస్నూల గ్రామమున గోవకాపులు మేలెడుకాలము లోఒక్కడ వారొక చెరువును మొగుళ్ల చెరువనుచు పేరుపెట్టిం చిరి. గోవకాపులుపోగా కొంతకాలమునకు అచెరువుమా తుఖుండిమున్నై పాడుపడిపోయెనట. దానిని బాగుచేయుట కైగ్రామ కరణములు నిజాంప్రభుత్వమువారిని ౨౩ యేం డ్లనుండి వేడగా వేలరూపాయలు ఖర్చుపెట్టి అచెరువిపుడు బాగుచేయించ బడినదట. దీనివల్లపస్నూల, కోడెను, ఖానా పురము, చెన్నపురావుపల్లి—యీ గ్రామముల భూములకునీటి పారుదల సౌకర్యము ఉద్ధరింపబడినది.

జాల్నాలో లాఠీప్రయోగము

జాల్నాలో మొహర్రంసందర్భమున జరిగిన హిందూ మసల్మానుల సంఘర్షణమొక్క వివరములుకొన్ని బయలెటిన పత్రికకు తెలియుచున్నవి.

మార్వాడీలు శ్రీరామనవమివాడు ఊరేగింపుతీసిరి. పో లీసువారు అటంకపరచిరి. ఉత్సవముతీసినవారు తమకుఅట్లు ఉత్సవముచేయుట చిరకాలమునుండి వచ్చుచున్న ఆచారమని రి. పోలీసువారు లాఠీప్రయోగించిరి. ఆకేసులకు గాయము లయ్యెను. అప్పటినుండి హిందువులందరు నాలుగురోజులు హ ర్తాల్ చేసి పోలీసులచర్యయెడ తమనిరసనను దెల్పిరి వారిలో పలువురు హైదరాబాదులో అధికారులకు మొరపెట్టుకొని న్యాయముపొందుటకై వచ్చిరారు.

జాగీరులలో మాఫి

నవాబ్ మీర్ హుంజాఖాన్ సా॥ జాగీర్దార్ గారు త మజాగీరులగు మొయిన్యాపురము జాగీరులో పంటలుపోయి నందున మ. ఘ. వ. నిజాముప్రభువుగారి ఫర్మానాప్రకా రము ౧౩౪౪ ఫసలీలో రూపాయికొకటింటికి రెండణాల చొ ప్పున మాఫీచేయించినారు.

హత్యలు! హత్యలు!

పర్భనిజిల్లాలో సేలూ భోరీకివారు ఖోర్గాపూరం నివాసి యగు సోగంధీలసేస్త్రీ రాత్రి మత్తులో పట్టెమంచముపై నూ న్నప్పుడు, నాదెళ్ళాలనువాడు తుపాకీతో ఒక్కెత్తిని కా ల్చెను. ఆమెచనిపోయినది. రక్షకశాఖవారు జాబితా కార్యా యి చేయుచున్నారు.

పర్భనిజిల్లా నివాసియగు మందరఖాయి తనస్వంతగృ హమందు రాత్రిభోజనానంతరము పడుకొని నిద్రపోవుచుండ ఎవరో దుర్మార్గుడు ఆమెకల తెగనరికిపోయి ఆచని తెలిసిరక్ష కశాఖవారు అతనికై వెదకుచున్నారు.

బాంసేతుజిల్లాలో మహ్తెడుసమీపములోని కోతా ళా పట్వారియగు యశ్వంతరావుచేనువద్ద పఖారాం అను గొల్లయొద్దవాడుండెను. వానిఎవరో చంపిరని రక్షకశాఖ వారికితెలిసి హంతకుని వెదకుచున్నారు.

నేమిలికొండ

(స్వకీయవిలేఖరి)

౯—౩—౪౪

ఆత్మహత్య విచారణ

౩౧—౫—౪౪ ఫ. తేదిన బావిలోపడి మరణించిన యశోబసిద్ధమను ౧౮ సంవత్సరముల యువతినిమయముతో పోలీసు విచారణతో తల్లి, బుద్దిగరప్రుటకు పెంపుతుంటాదినికోరినట్లు, వారుగద్దించినట్లు అంతమాత్రమునకే బావిలోపడినట్లు తేల గా పోస్టుమార్టమును గ్రాలు పోస్ట్రిటాలువర్తు శవమును పంపిరి.

ఆత్మహత్య

సేముల వెంకటరెడ్డియను సుమారు ౨౫ సంవత్సర ముల యువకుడు క్షయవ్యాధితో పై తీవములపై యాసవదలి బాధకు తాళజాలక చేదబావిపై అష్టెదూలమునకు దుమాలు తో నుర్లోనికిపోగా దుమాలు తెగి బావిలోపడిమరణించెను.

చిరుతపులి

౯—౩—౪౪ తేది పగలు సుమారు ౧౦ గంటలకు గ్రామ మునకుంటియున్న కొండకు మేతకై పశువులుపోగా చిరుతపు లి యొకఆవుపై గాయపరచగా కొద్దిసుహూర్తములో హాద్లు ముపడి ఆవుచెరుమరణించినది. చిరుతపులివలని భయముతో ప్రజ లు జంకుచున్నారు.

మొహర్రం

పీర్లపండుగ నేడు యేమాత్రము కల్లోలములు జరుగ కుండ ముగిసినది.

స్థానిక వార్తలు

రైలుప్రమాదము

బొల్లారంసమీపములో ఒకకుట్టుపనివాడు (దర్జీ) బాగ బండి (రైలు)క్రిందపడినవెంటనే మరణించినాడు

రాకపోకలు

౧౩ ఖుర్దాదు ౧౩౪౪ సా॥ హైదరాబాదు దక్కను.

ప్రథానామాత్యులగు మహారాజా కృష్ణప్రసాదుగారు శుక్రవారంరోజు బెంగుళూరుపోకలరని తెలియుచున్నది.

నవాబ్ సర్ సాలార్ జంగ్ బహద్దరుగారు ఉదకమం డలమునకుపోకలరని తెలియుచున్నది.

ఉద్యోగ విషయములు

పూర్వప్రకొత్వాల్ గారుండి ప్రస్తుతము సరఫ్ఖాస్ ము బారక్ స్పెషల్ ఆఫీసర్ అగు శ్రీయుత రాజాబహదర్ వెంకట్ రామారెడ్డిగారికి ఉపకారవేతనము ౫౦౦రూప్యములు యిచ్చు టకుగాను మ.ఘ.వ. నిజాంప్రభువుగారు మంజూరు దయచేసి నారు.

హైదరాబాదు

బజారు దరలు

(కోడారపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్ గంజ)

౨౨—౪—౧౯౩౫

		పల్లాంకి	రు. అ.
గోధుమలు శెలాల్కు మొదలు		,,	13_0_0
	వరకు	,,	13_8_0
బియ్యము దొడ్డువి	మొదలు	,,	14_0_0
	వరకు	,,	14_8_0
,, వానకరాంలు క్రొత్తవి	మొదలు	,,	17_8_0
	వరకు	,,	17_0_0
,, డిటో పాతవి	మొదలు	,,	19_0_0
,, కిచిడిసాంబాపులు క్రొత్తవి		,,	15_8_0
,, రామసాగరాలు క్రొత్తవి		,,	13_12_0
,, పిహోడీలు	మొదలు	,,	14_0_0
కందులు	పెద్దవి	,,	9_8_0
కందిపప్పు	పెద్దవి	,,	13_12_0
పచ్చ పెసలు		,,	9_0_0
పెసరపప్పు		,,	15_0_0
తెల్ల పెసలు		,,	8_0_0
మినుములు		,,	8_14_0
మినప పప్పు		,,	14_8_0
ఉలవలు		,,	6_8_0
జొన్నలు		,,	9_12_0
శిరిసెనగలు		,,	12_8_0
సెనగలు		,,	10_12_0
సెనగపప్పు		,,	13_12_0
ఉప్పు		,,	17_0_0
కప్పడం		,,	4_8_0
వత్తిగింజలు		,,	6_0_0
అలచందలు		,,	11_4_0
అనుములు		,,	7_8_0
బటాణీలు	మొదలు	,,	9_0_0
బెల్లము		,,	16_6_0
ఎఱ్ఱచక్కెర		,,	19_0_0
తెల్లచక్కెర		,,	13_0_0
పట్దాను చక్కెర	దొడ్డువి	,,	18_4_0
వేరుసెనగగింజలు చిన్నవి		,,	15_8_0
పసుపు		,,	16_0_0
మిరపకాయలు	మొదలు	,,	25_0_0
	వరకు	,,	36_0_0
చింతపండు	మొదలు	,,	14_0_0
క్రొత్తది	వరకు	,,	14_8_0
మెంతులు మంచివి ౧౬ శేర్లకు			3_0_0
అల్లం	౧౨ శేర్లకు మొదలు		1_12_0
వేరుసెనగనూనె	౧౨ ,,		4_8_0
నెయ్యి	౪౦ ,,		50_0_0
తెల్లగడ్డలు	౧౨ ,, మొదలు		1_4_0
ఎఱ్ఱగడ్డలు	పల్లా ౧కి మొదలు		8_12_0

యువజనాంధ్ర సంఘం హైద్రాబాదు

సెలవు

కథకులు - ప్రబుద్ధాంధ్ర సంపాదకులు

శ్రీ

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి

'వాఙ్మయగోష్ఠి'

౨౩ ఏప్రిలు మంగళవారం సాయంత్రం

౬ - ౩౦ గంటల నుండి

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయంలో

జరుగును

శ్రీయుత సి. ఎచ్. లూక్ బి. ఏ. గారు

అధ్యక్షత వహింతురు

అందరు దయచేయ ప్రార్థితులు

బి. ఎస్. సెట్టి

కార్యదర్శి కౌన్సిల్

Y. M. A. A.

రజతోత్సవము

హైద్రాబాద్ అప్కారీ మహకమాంగాను జరిగిన ప్రభువు రజతోత్సవముకొరకు చందా వసూలుచేయు నుద్దేశ్యముతో ఒకసభ ఏర్పాటుగావించినారు. ఇందులో చాలావరకు ముస్తాజర్లు, అప్కారివాండ్లు ఉండిరి. వీరినుండి చందావసూలుచేయబడునని తెలియుచున్నది.

నిజాంరాష్ట్రమందు ధరలు

౧౩౪౪ ఫసలీ - అర్ధిబెహిష్తు మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ రూపాయి ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	మొదటిరకపు పప్పు	రెండవరకపు పప్పు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్కజొన్నలు	ఉలవలు	ఉప్పు
హైద్రాబాదు నగరము	8_ 8	......	...	8_ 0	9_ 8	11_ 8	...	...	11_ 0	9_ 0
వరంగల్లు	8_ 1	16_ 4	18_ 8	7_ 1	13_ 0	12_ 5	...	13_ 0	8_ 10	9_ 3
కరీంనగరు	8_ 7	15_ 7	17_ 4	8_ 1	13_ 2	......	...	11_ 5	10_ 8	9_ 5
ఆదిలాబాదు	8_ 6	15_ 2	17_ 5	9_ 2	14_ 3	......	...	11_ 6	10_ 10	8_ 8
మెదకు	7_ 3	16_ 0	17_ 11	9_ 11	11_ 8	11_ 0	16_ 0	9_ 0	10_ 4	8_11
నిజామాబాదు	8_ 11	15_ 3	16_ 9	10_ 8	12_ 6	......	......	13_ 0	11_ 4	9_ 0
మహబూబునగరు	7_ 4	16_ 6	18_ 0	6_ 7	11_ 7	11_ 6	16_ 4	...	8_ 13	8_ 0
నల్గొండ	7_ 9	14_ 13	16_ 1	6_ 11	11_ 15	11_ 5	...	11_ [illegible]	7_ 8	9_ 8
ఔరంగాబాదు	7_ 7	......	...	12_ 9	15_ 6	11_ 5	11 0	16_ [illegible]	13_ 14	9_ 7
బీడు	5_ 10	......	20_ 0	10_ 8	15_ 13	13_ 15	...	...	13_ 13	8_10
నాందేడు	7_ 0	14_ 8	16_ 8	11_ 8	13_ 9	10_ 0	...	...	12_ 7	9_ 7
పర్భణి	7_ 5	......	18_ 11	11_ 5	15_ 7	10_ 11	...	...	13_ 5	9 15
గుల్బర్గా	6_ 1	14_ 8	14_ 0	7_ 15	13_ 9	12_ 14	12_ 0	...	8_ 15	8_ 7
ఉస్మానాబాదు	7_ 4	......	......	11_ 14	13_ 5	10_ 8	...	...	11_ 5	9_ 0
రాయచూరు	6_ 1	13_ 3	14_ 13	7_ 2	16_ 9	10_ 0	...	...	7_ 5	8_ 6
బీదరు	6_ 0	......	12_ 0	21_ 8	21_ 4	13_ 13	...	...	11_ 13	9 3

నిజాంరాష్ట్ర ఆదిహిందూ ప్రథమమహాసభ కందూరు

మొదటిదినము

యువసంవత్సర చైత్రశు౧౫ [౧౩౪౮ఖుర్దాదు ౧౭ ఏప్రిలు] నాడు రాత్రి ౯ గంటలవేళ ఈమహాసభ మహాబూబునగరముజిల్లాలోని కందూరులో, ఆహ్వానసంఘము వారిచేత ప్రత్యేకముగా మనోహరమగు నైసర్గిక దృశ్యముగల ప్రదేశమున నిర్మింపబడిన పచ్చనియాకుల పందిరిక్రింద పెట్రమాక్సు దీపముల కాంతులమధ్య సమావేశమయ్యెను.

ఆరంభమున జీవరక్షాప్రచారకమండలి(హైద్రాబాదు) వారి భజనపార్టీవారు (గ్రామమున మనోహరములగు గీతములతో ప్రచారముసల్పి వచ్చినతరువాత) ప్రార్థనాగీతములపాడిరి. తరువాత విఖ్యాతపండితవర్యులును, సంఘసంస్కారపరాయణులును ఆదిహిందూసోదరులకు పరమమిత్రులునగు శ్రీ దివ్వాడి సోమనాధరావుగారు ప్రార్థనముసల్పిరి. పిమ్మట ఆహ్వాన సంఘాధ్యక్షులగు హకీంకాయిరెడ్డిగారు మహాసభకు దయచేసినవారికి స్వాగతవచనములజెప్పిరి. అటుపైన శ్రీయుత యం. నారాయణరావు(హైకోర్టువకీలు,మహాబూబునగరము) గారి యుపపాదనము, శ్రీయుతులు మల్లేశరావు, శేషగిరిరావుగార్ల ఆమోదముపై జరిగినమీదట శ్రీయుత అరిగె రామస్వామిగారు అధ్యక్షపీఠమునలంకరించి పుష్పహారములతో గౌరవింపబడిరి. అధ్యక్షోపన్యాసము గంభీరముగా జరుపబడినప్పుడు వందలకొలదిగానుండిన సభ్యులు ప్రశాంతముగావినుచు, మధ్యమధ్య తమసంతోషమును కరతాళధ్వనుల మూలమున ప్రకటించుచుండిరి.

సందేశములు

౧. అఖిలభారత హరిజనసేవాసంఘ కార్యదర్శియగు ఏ. వి. థక్కరు ౨. హైద్రాబాదు హరిజనసేవా సంఘాధ్యక్షుడు శ్రీయుత రావి నారాయణరెడ్డి ౩. బాలకృష్ణారావు బి. ఏ. బి. ఎల్ ౪. బి. ఎస్. వెంకటరావు ౫. పులిజాల వెంకటరంగారావు ౬. బి. రామకృష్ణారావు బి. ఏ. ఎల్ ఎల్ బి; గారి సందేశములుచదువబడెను. రాత్రి ౧౧గంటలకు సభ ముగిసినది.

రెండవదినము: ఉదయము౮గంటలనుండి,

తీర్మానములు

(౧)

మహాఘనతవహించిన శ్రీనిజాముప్రభువునకును, ప్రభుత్వమునకును ఈమహాసభవారు అచంచలమగు రాజభక్తిని ప్రకటించుచున్నారు. (అధ్యక్షపీఠమునుండి)

(౨)

ఈక్రిందిమహాశయుల అకాలమరణమువలన ఆదిహిందూజాతికి కలిగినవష్టమునకు ఈమహాసభవారు తమదుఃఖమును ప్రకటించుచున్నారు.

౧. పండిత కేశవరావుగారు ౨. వరాలశెట్టి దేవేంద్రుడుగారు ౩. బాలారాముగారు ౪. హకీం గజపతిరంగారావుగారు [అధ్యక్షపీఠమునుండి]

(౩)

ఆదిహిందూజాతియొక్క ఉద్ధరణమునకై ఈక్రిందిసత్కర్యములు అవసరమని యీమహాసభవారు అభిప్రాయపడుచు ప్రభుత్వమువారిని తగినయేర్పాటులు చేయుటకై ప్రార్థించుచున్నారు.

(అ) నిర్బంధ ప్రారంభవిద్య
(ఆ) ప్రభుత్వోద్యోగములందు ఎక్కువ అవకాశములు కల్పించుట
(ఇ) ఈజాతివారికై వివిధవృత్తులను కల్పించుటకై పరిశ్రమశాఖను ప్రత్యేకముగా ఏర్పరచుట.
(ఈ) ఆదిహిందువులకొరకు అవసరమున్న చోటులందు ప్రత్యేకముగా పాఠశాలల నేర్పాటుచేయుట.
(ఉ) సహకారసంఘములను స్థాపింపజేయుట.

౧. శ్రీయుత యం. నారాయణరావుగారు
౨. ,, హకీం కాయిరెడ్డిగారు
౩. ,, సోమనాధరావుగారు
౪. బి. ఎస్. వేంకటరావుగారు

(౪)

ఆదిహిందూజాతియందలి వివిధశాఖలలో గల మనస్పర్థలను, భేదభావములను ఈమహాసభవారు ఖండించుచు, అందరును ఐకమత్యముతో మెలగవలయునని ప్రార్థించుచున్నారు.

౧. శ్రీయుత శేషగిరిరావుగారు
౨. ,, మల్లేశరావుగారు

(౫)

ఆదిహిందూజాతిలో వ్యాపించియున్న ఈక్రింది దురాచారములను ఈమహాసభవారు నిరసించుచు, వీనిని తక్షణమే తొలగించుకొనవలెనని స్వజాతీయులను హెచ్చరించుచున్నారు.

౧. మద్యపానము
౨. మురళీపద్ధతి
౩. ఆత్మగౌరవమునకు విరుద్ధముగ తమపేళ్లను చెప్పుకొనుట మొ॥

౧. శ్రీయుత శ్యామరావుగారు
౨. ,, సోమనాధరావుగారు
౩. ,, బాలయ్యగారు

(౬)

వేగారి పద్ధతినిగుఱించి స్పష్టమైన హుకుములు అనుగ్రహించినందుకు ఈమహాసభవారు మ. ఘ. వ. శ్రీనిజాంప్రభువుగారికిని, ప్రభుత్వమువారికిని తమకృతజ్ఞతను దెలుపుచు, అట్టి హుకుముల అర్థమును బాగుగా దెలిసికొని లాభముపొందవలయునని స్వకులసోదరులను హెచ్చరించుచున్నారు.

౧. శ్రీయుతయం.నారాయణరావుగారు
౨. ,, సోమనాధరావుగారు
౩. ,, మల్లేశరావుగారు

(౭)

అమానుషమగు అస్పృశ్యతా పిశాచమును పవిత్రమగు హిందూధర్మమునుండి పారదోలి నిరుపేదలగు ఆదిహిందూసోదరులను ఉద్ధరించుటకును, బహిరంగస్థలములోని బావులను, ధర్మశాలలను, సత్రాంగణములను వీరికి ప్రవేశమును అనుగ్రహించుటకును సవర్ణహిందూసోదరులను, ఈమహాసభవారు వినయపూర్వకముగా ప్రార్థించుచున్నారు.

౧. శ్రీయుత సోమనాధరావుగారు
౨. ,, బి. యస్.వేంకటరావుగారు

(౮)

మహాసభయొక్క తీర్మానములను అమలులో పెట్టుటకును, ఇతరసంబంధకార్యములు నెరవేర్చుటకును ఈమహాసభవారు ఈక్రిందివారిని స్థాయిసంఘసభ్యులుగా నెన్నుకొనుచున్నారు.

౧. శ్రీయుత అరిగె రామస్వామిగారు అధ్యక్షుడు
౨. ,, వి. వేంకటస్వామిగారు కార్యదర్శి
౩. ,, ఉపకోశాధి. భాగ్యరెడ్డివర్మగారు
౪. ,, హకీం కాయిరెడ్డిగారు
౫. ,, మల్లేశరావుగారు
౬. ,, బి. ఎస్. వెంకటరావుగారు
౭. ,, లక్ష్మణదాసుగారు
౮. ,, శేషగిరిరావుగారు
౯. ,, బాలయ్యగారు

తదుపరి అధ్యక్షుని ఉపసంహారోపన్యాసము జరిగినది; దీనిలో ఆదిహిందూసోదరుల కర్తవ్యములు సవర్ణసోదరుల బాధ్యతలును మనస్సునకు తగులునట్లు ప్రబోధింపబడెను. సుమారు ౧ గంటవేళ సభ సమాప్తమైనది. ఆరాత్రి హరికథయు, మూడవనాడు సత్యనారాయణవ్రతమును జరిగినవి.



మహాత్ముని మౌనవ్రతము ముగింపు

సత్యాన్వేషణ సాధనము

పరిశుద్ధాత్ముడగుటకు ప్రక్రియ

వార్ధాగంజి, ఏప్రిలు ౧౯:—

గాంధీగారు నేడుఉదయము ౪-౪౫ గం. నాల్గువారముల మౌనవ్రతము ముగించిరి,

ఈకాలమున తన అనుభవమునుగూర్చి ఎదుట ప్రార్థన సమయమున హాజరయినవారితో ముచ్చటించుచు గాంధిగారు, సత్యాన్వేషియగుతనవంటివారికి మౌనవ్రతము యెంతేని మేలు చేయుననిరి. మౌనములో ఏకాంతముగ నున్నపుడు, ఆత్మకు శాంతిపంతమగు సన్మార్గ మగపడుననియు అదివరకు అస్పష్టముగ. పెడదారులనుండు ఆలోచనలు స్పష్టతరమై సన్మార్గమున పడుననియు జెప్పిరి. మన జీవితము ఒకదీర్ఘమగు సత్యాన్వేషణ మార్గమును అనుసరించుచున్నది. అందు ఆత్మసంపూర్ణ వికాసమును పొందవలెనన్న యిట్టివిశ్రాంతి యుండవలెను. తానునుభవించిన ప్రశాంతత అసాధారణమైనదనియు, ఇక ముందు వారమున కొకరోజుతోబాటు: అప్పుడప్పుడుయిట్టిమౌనవ్రతము పట్టుచుందుననియు గాంధిగారు దెలిపిరి. కోపమును వశపరచుకొనుటకు మౌనవ్రతముఎంతో తోడ్పడుననిరి.

ఈనాల్గువారములలో గాంధిగారు తమవ్రాతఫలన్నిటిని ముగించుకొన గల్గిరి.

గోలకొండ పత్రిక
(శ్రీయువనామ సం|| చైత్ర) ౨౮
సోమవారము

నిజాంరాష్ట్ర ఆదిహిందూ మహాసభ

నిజాంరాష్ట్ర ప్రథమ ఆదిహిందూ మహాసభ కందూరుగ్రామమున గతగురు, శుక్రవారములలో శాంతముగాను, సక్రమముగాను జరిగినందుకు సంతోషమగుచున్నది. ఈమహాసభ ఇటీవలనే ఖమ్మములోజరిగిన తృతీయాంధ్రమహాసభలో అస్పృశ్యతా దురాచార నిర్మూలనమునకు సంబంధించిన ముఖ్యతీర్మానమునకైన క్రికిచాకుండ నిరాకరింపజేయబడుటచే ఆదిహిందూ సోదరులయందు గలిగిన సంపూర్ణనిరాశ యొక్కటియే మూలబీజముగ అనేకులకు దోచగలదు. కాని వాస్తవముగా తృతీయాంధ్రమహాసభయందు సంస్కారాభిమానులగు సవర్ణులు సనాతన ధర్మమితో వ్యవహరించినవారిపట్టుదలకు లొంగుట మాత్రము యీమహాసభకు మూల ప్రేరకము కాదు. ఇంతకుపూర్వము, రెండేండ్లక్రిందటనే ఆదిహిందూసోదరులలో ఉద్బోధము కలిగించి వారిని ఆత్మీయాభివృద్ధికి ప్రేరించు నుద్దేశ్యముతో మహాసభ నొకదానినిజరుపుటకు కొందరుఆదిహిందూనాయకులు తలపెట్టియుండిరి. ఏకారణముచేనైననేమి ఆకోరిక అప్పుడు సాఫల్యమునకురాలేదు. ఖమ్మంఆంధ్రమహాసభలో జరిగినసమాచారము మరల ఆకోరికకు మంచి దోహదమొసంగియుండవచ్చును.

ఎట్లైనను, కందూరిలోజరిగినమహాసభ ఆదిహిందువులకు సనాతనసవర్ణులయెడ ద్వేషభావమేర్పడి హిందువులలోనుండి చీలిపోవు నుద్దేశ్యముతో పుట్టినదికాదనుట స్పష్టము. ఇందుకు మహాసభవారి ౨ వతీర్మానములో "సవర్ణహిందూసోదరు"లకు చేయబడిన "వినయపూర్వక ప్రార్థనయే" ప్రబలనిదర్శనము. ఆదిహిందువులలో అంతస్సంస్కారముగలిగించి, వారిని సవర్ణహిందూసోదరులకు యెక్కువ ఆదరణీయులుగజేసి హిందూసంఘమునుబలపరచుటకే యీ మహాసభ తోడ్పడగలదని మావిశ్వాసము. అధ్యక్షోపన్యాసములో సవర్ణహిందూసోదరులకు గావించిన విజ్ఞప్తిలో నీవచనములనుగమనించుడు:—

"సవర్ణులు అస్పృశ్యతా నివారణకొరకు చేయుచున్న అమూల్యమైన సేవవారి పూర్వపు పాపపరిహారమని మహాత్ముడు సెలవిచ్చి, ఆదివారి విధికృత్యమని వచించినను మేము మాయెడల జేయబడుచున్న మహోపకారమనియే తలంచుచున్నాము. దయామయులు, శరణాగత వత్సలులు, అహింసాతత్పరులు నగు హిందూసోదరులు మాయెడ నెంతకాలము కాఠిన్యము వహించి సహించియుండగలరు? మేమువిశాలవిశ్వ సోదరులము. మమ్ము లేవనెత్తి ఆదరించుటవలన దేశసౌభాగ్యమునకు మార్గమేర్పడును. మానవులకుగల సామాజిక హక్కులనుమాకు ప్రసాదించుటయందు తమలో నెవ్వరును నిరాకరించరని నమ్ముచున్నాను. అట్టివారెవ్వరైన నున్నచో మేము వారికిదయగలుగునట్లు వేడుకొనెదము. మాపూర్వీకులస్థితిజూచి వారికి కరుణ యేల గలుగదు! మాకుశాస్త్రవాదములతోబనిలేదు, తర్కవితర్కములతోను, రాద్ధాంతసిద్ధాంతములతో మేముగెలువలేము. చర్చలతో మాకు ప్రసక్తిలేదు. అట్టిమహాపురుషులు పడిన పడిపడి వారి చరణద్వయమును బట్టుకొని, వారిఅంతఃకరణమున, విశుద్ధమైనభక్తియందుమాకుత్తారకము పుట్టునట్లువేడుకొని "శాశ్వతభోగము" తోలగించవలెనని ప్రార్థించుటయే మాపని సేవనుకుంతకరుణదలము."

"విజ్ఞానవంతులైన తాముతమసోదరులతో సమానహక్కుల ననుభవించుచున్నామను సంతృప్తిగల్గి, తాము భిన్ననీచజాతివారమను మాటనే మరచియుండు ఆదిహిందువులు హిందూసంఘమున కెంతబలముగనుందురో తద్విపరీతమగు హీనస్థితిలోనుండువారు అంతబలముగనుండజాలరుగదా! మొత్తముపై అధ్యక్షోపన్యాస ధోరణినిబట్టియు మహాసభవారామోదించిన తీర్మానములనుబట్టియుచూడ, అస్పృశ్యతానిర్మూలనముయెడలను హరిజనోద్ధరణముయెడలను సవర్ణులలోకొందరికిగలద్వేషము కాలక్రమమునతప్పక నశలగలదనియు, గాంధిమహాత్ముని ప్రబోధమువలనసవర్ణులలో అధికసంఖ్యాకులునుతమయభివృద్ధికిగాను చేయుకృషికి తాముగూడ స్వయంకృషిచేతోడ్పడి వారి ఆదరమును కాపాడుకొనుచుండినచో, తమకు త్వరలో తప్పక మంచికాలము రాగలదని ను —ఆదిహిందూసోదరులకు దృఢవిశ్వాసమున్నట్లు స్పష్టమగును. సనాతనులు యిదిగుర్తించి, తమ హృదయములలో ఆదిహిందువు లనబడువారిని యింతకాలము చూచినట్లు చూచుట యెంత అన్యాయమో నిష్పక్షపాతముగ ఆలోచించుకొనిపశ్చాత్తాపపడి, ఆదిహిందువులవిశ్వాసమును సార్థకముచేయుదురుగాక!

మహాసభవారి తీర్మానములను అమలులో పెట్టుటకును తత్సంబంధములగు యితరకార్యములను నెరవేర్చుటకును మహాసభవారునియోజించిన స్థాయిసంఘమునందు ఆదిహిందువుల ప్రాతినిధ్యము తృప్తికరముగనున్నది. అంతర్భేదములవైపు దృష్టిప్రసారణచే నిజాంరాష్ట్ర ఆదిహిందూ మహాసభ ఆదిహిందువులందరి ప్రతినిధిసంఘమను గౌరవమునకు యేమాత్రమైనను భంగము రాకుండ జాగ్రతవహించుచు, మహాసభవారు గావించిన ౩ వతీర్మానముయొక్కయు, ౧౭వ, ౬ వ తీర్మానములయొక్కయు అర్థమునుసాధించుటపై మహాసభయొక్క భవిష్యత్తు ఆధారపడియున్నది.

మున్నూరుకాపు మహాసభ.

ఇంతలో నీరు ౨౮ తేదీప్రాంతములలో హైద్రాబాదు నగరమున మున్నూరుకాపు మహాసభజరుగుననిప్రకటించుటనుపాఠకులు గమనించియుందురు; ఈసంఘమువారీ రాష్ట్రములో లక్షలకొలదియున్నారు అనేకులు వ్యవసాయము, వర్తకము ముఖ్యవృత్తులుగ గలవారైయున్నారు. అన్నియు బాగుగనే యున్నవి కాని యీసంఘములో ఐకమత్యము తక్కువగా కనబడుచున్నదని మాకుగోచరించుచున్నది. ఈసభ గావింపవలెనని సుమారు ౩-౪ సంవత్సరములనుండి ప్రయత్నములు జరుగుచుండినను నేటికైన కార్యరూపము దాల్చుచున్నదని వినుటకు సంతసించుచున్నాము.

అనేకులు కులముపేరుపై ననేకగవులాడుట మాపత్రికలో చదివినప్పుడంతయు మాకునవ్వువచ్చుచుండెడిది. కొందరీకులమును కేవలము "కాపు" వారనిపిలువవలెననియు, మరికొందరు "తోటబలిజలు" అనినామకరణము చేయవలెననియు, ఇంకాకొందరు "మున్నూరు కాపులు" అనియు, "కాదు కాదు" తెలగాలనవలయుననియు ఈనామకరణముపై తగాదాలు పెంచుకొని ఇది పరిష్కారమగువరకు సభకాకూడదనియు పట్టుపట్టినట్లువినుచుంటిమి. ఇది పెండ్లికి పిచ్చికిసంబంధించిన న్యాయమువంటిది.

ఒకవేళనామకరణములో అభిప్రాయభేదములుండిన నుండుగాక. కానిఇంతమాత్రముననే సభకూడదనుట న్యాయముకాదు; ఎవరివాదమునరియైనదో ఏపేరు నిజమైన సవ్యమైనపేరో, యేది చారిత్రికమైనదో యీవిషయములను వ్యక్తులువివాదపడుటకున్న సభలోనందరును కలిసిఆలోచించిఅధికసంఖ్యాకుల అభిప్రాయముచే నిర్ణయించిన వివాదము సులభముగా పరిష్కారమగును.

ఈకులములో ప్రధానపురుషులు చాలమందికలరు, ధనికులుకలరు, విద్యావంతులు కలరు, పలుకుబడికలవారు, సంఘసేవకులు కలరు. కేసరినత్తయ్యగారు, శ్రీపతిరంగయ్యగారు, తుంగా రామన్నగారు, అమరంరాజయ్యగారు వెంకటస్వామివకీలుగారు, లక్ష్మీనరసయ్యగారు జొజ్జంనరసింహులుగారు మున్నగు వారెందరోగలరు. ఇంకను పరిచితులుగాని వారెందరోయుందురనుట నిర్వివాదము. ఇట్టివారంద రభిమానముతో, పట్టుదలతో కార్యముసాధించిన సభ జయప్రదముగా కొనసాగునని చెప్పగలము.

ఈకులము చరిత్ర యెవ్వరును వ్రాయలేదు, ఈకులములలో విద్యావ్యాపకము తక్కువ. ఈసంఘములో కావింపవలసిన సాంఘిక సంస్కారములు చాలగలవు. ఇవన్నియు సిద్ధింపవలెననిన మహాసభ చాలయవసరము. ఈసభ ఏలాటి యంతరాయములులేక యితరకులములతోగాని తమలో కాని ద్వేషములు కలిగించక జయముగా కొనసాగునని యాశించుచున్నాము.

నిజాంరాష్ట్ర
మున్నూరు కాపు మహాసభ హైద్రాబాదు

నిజాంరాష్ట్ర మున్నూరుకాపుమహాసభ రాబోవు వైశాఖబ౹౧౪౸ం౧౯౩౬ మార్చి ౨౮౩౯ తేదీల ౧౨౩౪ర ఫ. శుక్ర, శనివారములలో శ్రీయుత డాక్టరు కవశసుందరంగారి అధ్యక్షతక్రింద జరుపుటకు నిశ్చయింపబడినది. ఆహ్వానసంఘ సభ్యత్వముచందా ౨౧రూపాయిలు. మహాసభ ప్రతినిధి రుసుము ౧ రూపాయి. రూపాయికిమించిన మొత్తము కొసగువారు సహాయ్యులుగా యెంచబడుదురు.

ఇదివరకు మహాసభకు వాగ్దానమొసర్చిన దాతలు ౩౪ గురు. ఇప్పుడు ౧౩౫౹. శ్రీయుత నేరి జగడ్బాయమలుగారు ౨౫రూపాయిలు వాగ్దానమొసర్చిరి. శ్రీయుత గోటాలపీర య్యగారు మహాసభ జయప్రదముగ జరిగినయెడల ౧౫౦౹ రూపాయిలు యిచ్చుటకు వాగ్దానమొసర్చిరి. వీరి ఉదారభావమునకు యెంతో కృతజ్ఞతము.

అహ్వానసంఘ సభ్యులు

అహ్వానసంఘ కార్యాలయము
ఈసామియాబజారు
హైద్రాబాదు దక్కను.

నిరుద్యోగియొక్క ఆత్మహత్య

హైద్రాబాద్ నగరంలోని దానవఫాసివానియగు మంజాయపాసేఠ అను యువకుడు చిరకాలమునుండి ఉద్యోగమునకై బహుప్రయాసపడి విఫలుడై కవక్యయమునకు డబ్బులేక, చేయుటకు ఉద్యోగములేక విపరీతమైన విపత్తుకొన్ననూ అపజయము గాంచుచుండెను. ఇంతచేసినీని అతడు మితిమీరిన నల్లమందు తిని ఆత్మహత్య గావించుకొనెను. కొనికొందరికది తెలిసి ఆతని చికిత్సాలయముచేర్చిరి. అక్కడ నల్లమందుతిని వేసెను. ఈ యువకుడు నల్లమందుతినక ముందు ఒకజాబు వ్రాసియుంచెను. అందులో నేను ఉద్యోగముకొరకై మిక్కిలికష్టపడి ఉద్యోగములప్పుడు పొందక ఆకలితో బాధపడలేక ఆత్మహత్యగావించుకొన్నానని వ్రాసియున్నది.

ఆత్మగౌరవము గుర్తించుడు

నిజాంరాష్ట్ర ఆదిహిందువులకు ప్రబోధము

అరిగె రామస్వామిగారి అధ్యక్షోపన్యాసము

సభా సమావేశోద్దేశము

"అన్నికులములవారు తమ అభివృద్ధికై కృషిసల్పుచున్నారు. ఏయేసంఘములు వెనుకబడియున్నవో వారెక్కువగా తమ అభివృద్ధికై ప్రయత్నించవలసియున్నది. అనేకవేల సంవత్సరములనుండి అణగద్రొక్కబడియున్న మన సంఘము అందరికంటె తీవ్రమైన కృషిసలుపవలసియున్నది. అభివృద్ధి ప్రయత్నములలో మనమందరమేకభావమున సమావేశమగుట యొకముఖ్యసాధనము. ఇట్టిసమావేశముల ఆవశ్యకత పట్టణముల కంటె పల్లెలయందెక్కువగలదనుట నిర్వివాదాంశము. మహబూబునగరము జిల్లాలోని కులబాంధవుల ప్రేమను పాత్రులైన మామిత్రులగు శ్రీయుత హాకింజాయిరెడ్డిగారు ఈమహాసభను ఈగ్రామమునకాహ్వానించి ఇతరజిల్లాలవారికి మార్గదర్శకులైరి.

మనమందరమిచట మన ప్రస్తుతస్థితి అభివృద్ధిమార్గముల నాలోచించుటకై సమావేశమైయున్నాము కనుక సభాచర్యలందు ఈర్ష్యభావమునకుగాని, స్వార్థపరత్వమునకుగాని చోటీయ్యక విషయములను నిష్పాక్షికముగా నాలోచించవలయునని నివేదించుచున్నాను."

అధికారులకు కృతజ్ఞత

ఆదిహిందువులు రాజభక్తిపరాయణులని వేరే వచించవలసిన అవసరములేదు. మనజాతి అభివృద్ధియందు ప్రజానాయకులేగాక ప్రభుత్వమువారుగూడ సానుభూతి గలిగియున్నారు. ఈసభ నిచ్చట జరుపుటకొరకగానే అనుజ్ఞ ప్రసాదించిన మహబూబునగరముజిల్లా అధికారులకు కృతజ్ఞతను జూపించుట నావిధియైయున్నది.

ఆదిహిందువు లెవ్వరు?

మనలోననేక తెగలేర్పడియున్నను మనమందరమును ఆదిహిందువులమేయనియు, అందరము నొకేసంఘమునకు చెందినవారమనియు మనము మరవగూడదు. మనలో మనకు భేదము లెన్నియున్నను, మనమందరమితరులచే నేకదృష్టితో చూడబడుచున్నామన్న విషయము జ్ఞప్తియందుంచుకొనవలెను. ఆదిహిందువులనువారెవరో తమకుముట్టచెప్పకట నివేదించెదను: అస్పృశ్యులు, అంటరానివారు, పంచములని పిలువబడుచుండినవారందరు ఆదిహిందువులే. మనము ఇంతకన్న హీనమైన నామములచే నుచ్చరింపబడుచుండెడివారము. కాని ఇటీవల ఇట్టిపద ప్రయోగములు తక్కువగుచు ప్రభుత్వమువారలే మనలనందరిని ఆదిహిందువులను పేర నామకరణమొనర్చియున్నారు. దేశము, భాషనుబట్టి ఆంధ్రదేశములోనివారు ఆదిఆంధ్రులనియు, ద్రావిడదేశములోనివారు ఆదిద్రావిడులనియు, కర్ణాటకప్రాంతమువారు ఆదికర్ణాటకులనియు, మహారాష్ట్రదేశములోనుండువారు ఆదిమహారాష్ట్రులనియు వ్యవహరింపబడుచున్నను. అట్లే పిలువబడుచున్నారు మనలో మాల మాదిగ మున్నగు తెగలవారందరు ఆదిహిందువులను నామముతోనే వ్యవహరింపబడుచున్నారు. కనుక మీరెవ్వరేని ప్రశ్నింపబడినచో మాల, మాదిగ పదప్రయోగమును మాని ఆదిహిందువులమని చెప్పుకొనవలెను. భాషనుబట్టి విభేదమేర్పడవలసివచ్చినప్పుడు ఆదిఆంధ్రులమని, ఆదిద్రావిడులమని చెప్పుకొనవచ్చును ద్రావిడులనగా అరవభాషను మాట్లాడువారని తెలిసికొనవలెను.

ఐకమత్యము

జాతియొక్క అభివృద్ధి వారియందలి ఐకమత్యముపైనాధారపడియున్నది. నానాతెగలుగా చీలిపోయినచో సన్నగిల్లిపోయి క్షీణదశకు కారణమగును. ఆదిహిందువులకు చెందిన వివిధతెగలవారు పరస్పరకలహములను, భిన్నభావములను మాని ఐకమత్యము గలిగియుండినచో అభివృద్ధి కరతలామలకమగును.

హిందూజాతి అపారమైన సముద్రమువంటిది. దానిలో వివిధకులములవారు, వివిధభాషలవారు, భిన్నమైన ఆచారవ్యవహారములుగలవారు చేరియున్నారు. అట్లేమన ఆదిహిందువులయందుగూడ అనేకతెగలవారుగలరు. హిందువులలోని నాలువర్ణములవారు మనలను అంటరానివారినిగా వెట్టినర్చిరో మనముగూడనట్లే మనజాతిలోనివారిని జూచుట శోచనీయము. మనలోనున్న భిన్నభావములు తొలగిపోయినగాని మనము హిందువులలో వరకు సాత్రులము గాజాలము.

హిందువులలోనున్న వివిధమతములవారు వియ్యంపొత్తు కంచంపొత్తును అంగీకరించుటలేదుగదా! అట్లే మనయందైకమత్యము గావలెనన్నచో వియ్యంపొత్తు కంచంపొత్తుగావలెనని నిర్బంధించుటయనితలంపకుడు. ఈవిషయము వ్యక్తులయొక్క ఉదారాశయములపైన నాధారపడియున్నది. ఇట్టివ్యక్తులసంఖ్య క్రమముగా వృద్ధియైనచో సంఘముయొక్క అభ్యుదయమునకుమార్గమేర్పడగలదు. వియ్యంపొత్తుకుటుంబములయొక్క ఆర్థికస్థితి గౌరవసంపదను మున్నగువిషయములతో గూడుకొనియున్నది. కంచంపొత్తు హిందువులలోనుండుటకు కారణము వారియాహారసామగ్రియందు భేదముండుటవలననేకాని మన ఆదిహిందువులలోని తెగలయందు ఆచారవ్యవహారములందు భిన్నత్వములేనప్పుడు కంచంపొత్తు బాధాకరమైనది గాజాలదు. ఈవిషయమున సభవారాలోచించదగినదని నాయభిప్రాయము. మనలో శైవమతస్థులు వైష్ణవమతస్థులున్నారు. అనగా విభూతిధారులును, తిరుమణిధారులునుగలరు ఒకతెగకు చెందినవారయ్యును పరస్పరము వియ్యంపొత్తును, కంచంపొత్తును అంగీకరించనిదినములు గడచిపోయినవి. వీరిలో పరస్పరసంబంధబాంధవ్యములు జరుగుచున్నట్లే క్రమముగా మనజాతిలోని తెగలలో సంస్కారాభిప్రాయములు, ఉదారాశయములు వ్యాపించవలసిన అవసరముగలదు.

గూడనున్న మేలునుకోరి అనేకవిధములతోడ్పడుచున్నారు, శిష్టాచారములను నెలకొల్పి మనలో విద్యావ్యాప్తికొనరవలెనని ప్రయత్నించుచున్నారు. ఇట్టిసదవకాశమును జారవిడువక మనము మనయభివృద్ధికై ప్రయత్నించవలెను.

స్వయంకృషి

జాతియొక్క అభివృద్ధియంతయు స్వయంకృషిపైననే ఆధారపడియుండును. మనము ఇతరులపైన నెంతవరకు ఆధారపడియుందుమో మనము కృతకృత్యులము కాజాలము. కనుక మనము మనలోగుచున్న దురాచార పిశాచములనుతొలగించుటకు కృతనిశ్చయులము కావలసియున్నది. మనము సదాచారసంపన్నులమగుటకు తీవ్రమయిన కృషిసలుపవలెను.

ప్రభుత్వాదరణ

పరమేశ్వరునిట్లే ప్రభుత్వమువారుగూడ నట్లే తమ ప్రజలనందరిని సమానదృష్టితో జూచుచున్నారు. సూర్యుడు వెలుగునను, వాయువు గాలిని, వరుణుడు వర్షమును భూదేవి పంటలను అందరికి సమానముగానే దయచేయుచున్నారు; ఆదిహిందువులకు తక్కువచేయుటలేదు. అటులే ప్రభుత్వమువారుగూడ ప్రజాభ్యుదయమునకై చేయుసత్కార్యములవలన మనము లాభముపొందవలెననియే యాశయమునే గలిగియున్నారు. ఇంతేగాదు మనకై ప్రత్యేకముగా సౌకర్యములను గలిగించుచున్నారు. సహాయములను ప్రసాదించుచున్నారు. ఇట్టివానినిపొందుటకు అనుభవించుటకు మనయందు యోగ్యతను అర్హతను మనము సంపాదించుకొనవలెనిచో ఆదిమన కర్తవ్యమగును.

విద్యావ్యాప్తి

మానవజీవితమునకు విజ్ఞానము ముఖ్యలక్షణము. విజ్ఞానమునకు విద్యమూలము. మనబాలికలకు విద్యగరపబడనిచో మనయందున్న మూఢవిశ్వాసములు, దురాచారములు, పిచ్చిన మ్మకములు మనసంఘమును బాధించుచునేయుండును. కనుక నిర్బంధోచిత విద్యావిధానమును ఆదిహిందువుల గ్రామములందు ప్రవేశపెట్టవలెననినమను ప్రభుత్వమువారినసవినయముగా వేడుకొనవలెనియున్నది. మనపిల్లలకొరకు ప్రత్యేకపాఠశాలలు



నిజాంరాష్ట్ర
ఆదిహిందూమహాసభాధ్యక్షులు
శ్రీయుత అరిగె రామస్వామిగారు

సవర్ణుల అభిమానము

మనజాతివారందరు ఇంచుమించుగా హిందువుల దేవతలనేపూజించుచు హిందూ నామములనే ధరించియున్నారు. ఇట్లుండినంతకాలము మనహిందూసోదరులు మనలనుమూరమముగానుంచుటచేత కొందరుపతితులై విడిపోవుట సంభవించినది ఈమరవకను ఇప్పుడు మనఅగ్రజాతిసోదరులే గ్రహించి మన యభ్యుదయమునకై పాటుబడుచును ముందరంజవేయుచున్నారు. దేశమునందెన్నియోసంస్థలు బయలుదేరినవి. ఆసేతుహిమాచలమువరకు అస్పృశ్యతా నివారణయను గంటానాదము మార్మ్రోగుచున్నది. దరిద్రనారాయణుల పాలిటిదేవతయగు గాంధిమహాత్ముడే హరిజనోద్యమమునే జీవితపరమావధిగాజేసికొని ప్రోత్సహించుచున్నాడు. మన ప్రభుత్వమువారు అవసరమాలేదాయను విషయము చర్చనీయాంశము. ప్రభుత్వమువారి విద్యాలయములలో మనకు ప్రవేశించుహక్కు ఉండవలెను. ఇద్దానినినిరాకరించుటకధికార మెవ్వరికినిలేదు. పట్టణములలోనుండువారు తమపిల్లలను వీలుగానున్నంతవరకు ప్రభుత్వమువారిపాఠశాలలకంపి జ్ఞానవిద్యబడసేయు సౌకర్యమువలన లాభమునుపొందవలెను. కాని సంఘముయొక్క దారిద్ర్యము పల్లెలందెక్కువగా నగపడును. కూలిచేసిజీవించు కుటుంబములలో చిన్నలు, పెద్దలు అందరుపాటుపడవలసియుండును. అల్పకాలములో మాతృభాషయందు వ్రాయనుచదువను నేర్పుటకు ప్రత్యేకవిధానము అనుసరింపబడవలెను. పగటివేళ జీవనమునకై పనిచేయవలసినవారికి విద్యాలాభముగలుగుటకై రాత్రిపాఠశాలల అవసరమెంతేని కలదు.

మద్యపాననిరసనము

విజ్ఞానముతోపాటు సౌజన్యము వలవరచుకొనవలెను. మద్యపానపిశాచము మనవారిని పీల్చిపిప్పిచేయుచున్నది. ఆర్థికముగా మనము బాగుపడవలెనన్న త్రాగుడుమానవలెను. దినమంతయుకష్టపడిపనిచేసి సంపాదించిన కూలిని మనవారు త్రాగుటయందువినియోగించుటచే దేహమునకు చెరుపునుగలిగించి ఆయువును నష్టపరచుచున్నారు. కుటుంబావసరములను గూడపాటించక, భార్యాపిల్లలనుగూడలక్ష్యపెట్టక సంఘమునకు, దేశమునకుగూడ హానికారకులగుచున్నారు. త్రాగుడు మంచిదని అలవాటుగలవారుగూడ వాదించజాలరు. ఈద్రవ్యమునే బలవర్ధకమగు ఆహారముకొరకు వెచ్చించిన ఎంతయో మేలుగలుగును. ఇట్టియలవాటుగలవారు ఇకముందుదీనిని వదలివేయుదుమని ప్రమాణముచేసిననేగాని ఇట్టిసభలవలన ప్రయోజనముండజాలదు.

గోమాత

హిందువులకు గోవు మాతవంటిది. గోవునెడ పూజ్యభావముండుటయే హిందువనుటకుముఖ్యలక్షణము. గోవధను మానవలెనని మనప్రభువుగారుగూడ ఫర్మానుదయచేసినారు. ఆంగ్లజాతిసోదరులు మనపురోభివృద్ధికై కృషిసల్పుచుండెవారిమనము మెప్పించుకొనునట్టికార్యములను మనమేల మానరాదు. గోమాత మనకుగూడ ఎన్నియోకారణములవల్ల పూజ్యమైనది. గోసంపద మానవునిజీవితమునకొంతవరకు సహకారియన్న విషయము విస్మరింపదగనిది.

మాంసభక్షణము

అగ్రజాతివారి అభిమానాదరణములకు పాత్రులమగుటకు పశువుల మృతకళేబరములనుమనము భుజించు నలవాటుగల్వారమును వాదయుగలదు. మాంసాహారభక్షకులకు నేమంతమువారును మృతకళేబరములను భుజించుటకొప్పుకొనరుసరికదా అట్టిఆహారము నిషిద్ధమనికూడ శాసింపబడినది. కనుక మనమిట్టి నిషిద్ధమైన ఆచారమును మానవలెను.

ఆరోగ్యస్థితియందును కొన్నిపండుగలందును, పర్వదినములలోను మాంసాహారము మనలోగూడ నిషిద్ధమైయున్నది. అమ్మతల్లి (స్ఫోటకము) ప్రవేశించిన గృహములలో మాంసాహారమునుభోతిగా మానివేయుట మనకుక్రొత్తగాదు. ఇయ్యది అస్వాభావికమును అమానుషమైన ఆహారమనివారలంపు. నేనుగూడ కొంతకాలముకర్తు మాంసాహారినై రోగపీడితుడనై డాక్టరసలహానమనుసరించి మాంసాహారమును వర్జించితిని. నాటినుండి ఆరోగ్యవంతుడనై యున్నాను. నావలెనెందరో వ్యక్తులబాంధవులు మాంసాహారవర్జితులై శాకాహారపరీక్షను అవలంబించియున్నారు.

హిందువులలో బ్రాహ్మణవైశ్యసంఘములు తప్ప తక్కినవారు మాంసాహారులుగా నున్నారు. తదితరదేశములవారు మాంసాహారులయ్యును మనకంటె ఉత్తములుగా నెంచబడుచున్నారు. మనము వారితో సమానస్థానము లభింపవలెనన్నచో వారికంటె ఉత్తమాదర్శము గలవారమై యుండుట మంచిది.

పరిశుభ్రత

మనము మనదేహము, గేహము (ఇల్లు) వస్త్రములు, వీధులను పరిశుభ్రతముగ నుంచుకొని ఆహార, విహారనియమములుగలవారమైయుండుట మన ముఖ్యవిధియైనది. శుచి, శుభ్రత ఆరోగ్యమునకు మూలసాధనము. ఈవిషయమున మనమెక్కువ శ్రద్ధవహించవలెను. ఎంత ఉదారభావముగల్వారమైనను అశుచిగానుండువారి సాహచర్యమును సహించజాలరు. పరిశుభ్రముగానుండినచో మనకు బహిరంగస్థలములందును, పవిత్రస్థానములలోను ప్రవేశము నిరాటంకముగ నుండగలదు.

మురళీలు

మనలో కొన్నిచోట్ల కన్యలను దేవతలపేర పార్వతీఅని, భోగులని వదలివేసి అవివాహితులనుగానుంచుట ఆచారమైయుండెను. ఇట్టిమురళీలపద్ధతి క్రమముగాపెరిగి వారిని దురాచారులను, వితీభ్రష్టులనుగా సొసర్చి సంఘమునకెంతయో అపఖ్యాతికరమైయున్నది. ఇది తగ్గుచున్నది. ఈఆచారము పూర్తిగా నిర్మూలింపబడవలసియున్నది. ఈమురళీల గృహములు కలహమున కునికిపట్టయి త్రాగుబోతులకు, పతితులకు, దురాచారపరాయణులకు తావొసంగుచు ఎన్నియో సంసారములను దుఃఖముపాలుజేయుచున్నవి. కనుక అభిమానము పౌరుషముగల మనసంఘమందలిపురుషులు ఇట్టికన్యలను వివాహముచేయుటకు వరుసగట్టవలెను.

మితవ్యయము

దినమంతయు కష్టపడిసంపాదించిన ద్రవ్యమువ్యయపెట్టుటయందు మనము జాగరూకులమై యుండనిచో ఆర్థికముగామనము బాగుపడజాలము. శుభాశుభకార్యములయందు అమితవ్యయము చేసి అప్పులపాలై బుణగ్రస్తులగుట అవివేకమైనది.

ఆర్థికాభివృద్ధి

మనముచేసెడిపనికి తగినప్రతిఫలముబలించనిచో కృషిపెంపకూడదు. మనజాతివారు కష్టజీవులుగాని తగినప్రతిఫలము లభించుటలేదు. సాధారణముగా పల్లెలందు మనవారికిచ్చువేతనములుబహుస్వల్పము. అదియును కొంతయునకీయబడదు. సాంవత్సరికవేతనములపై మనముజీవిసలగుచున్నాము. గొంగడి, చెప్పులు, కొంతధాన్యము ఇయ్యబడును. ఇదిపొట్టకుబట్టకుసరిపోదు. రోగమువచ్చినను నొప్పివచ్చినను పెండ్లిపేరంటములకును మనవారికిడబ్బులేనేలేదు. అట్టి అసహాయస్థితియందు యజమానులైనవారు కొంతద్రవ్యసహాయము చేసి దానిపైవడ్డీపైవడ్డీవికట్టి అలుబిడ్డలు సహితముగా నిరంతరదాస్యముక్రింద కట్టివేయుచున్నారు ఒకపటేల్‌బీసుదుతినికొనినఅప్పు అతనికుమారులు,మనిమనుమలవరకును, వేయేళ్ళనిరంతరము, నిర్బంధదాస్యమునంటేకుటుంబమును మ్రింగివేయుచున్నది. నింపమునిచ్చినానికిచలిలేదన్నట్లు ఇట్టిదుర్భరమైన దాస్యమున కలవాటుపడినవారదరిగానలేకున్నారు. ముక్తిసాధనమును గురించి ఆలోచించెదరుగాక!

దయామయులగు మన ప్రభుత్వమువారు పరపతిసంఘములనుస్థాపించి ప్రజలఆర్థికస్థితిని బాగుపరచుటకు కృషిసల్పుచున్నారు. సామాన్యముగా గ్రామములలో స్థాపించబడుపరపతిసంఘములలో నిరంతర దాస్యమునందున్న మనబీదకుటుంబములకు తావులేదు. ఆదిహిందువులకొరకు ప్రత్యేకముగా విద్యాశాఖవారువిద్యాభివృద్ధికై ప్రయత్నముచేయుచున్నట్టె మనకొరకు ప్రత్యేకముగా సహకారశాఖను నెలకొల్పినచో మనము బాగుపడవచ్చును. గాని „అన్యథాశరణంనాస్తి"యని మనవిచేయుచున్నాను.

బ్రిటిషుప్రాంతములో నున్నట్లు లేబరుకమీషనును నియోగించి,మనవారికెక్కువ జీవనోపాధులనుగల్పించు కృషిసల్పవలసియున్నది.

వృత్తులు

మనజాతివారిలో వ్యవసాయమే కాక వివిధపరిశ్రమలుండెడివి. అందుముఖ్యముగా నేతపరిశ్రమ క్రమముగా క్షీణించుచున్నది. తోళ్ళపరిశ్రమను పెంపుజేయుటకెంతో యవకాశముగలదు. తోటపంటలనువృద్ధిపరచుటకు పెట్టుబడి అవసరము. ఇంకను అక్కడక్కడనిలిచియున్న కొళ్ళల వృద్ధిపరచి అవసరమైనచోట ధనసహాయముచేయుచు,సహకారసంఘములనెలకొల్పి ప్రోత్సహించుటకై మన పరిశ్రమశాఖవారి శ్రద్ధ అవసరమైయున్నది. పట్టణములలోనుండువారు వివిధవృత్తులనవలంబించి స్వతంత్రజీవనమును గడుపుచున్నారు. పల్లెలలోనుండువారు పీలైనంతవరకు అన్నివిధములైనవృత్తుల నవలంబించవలెను. ఆదిహిందువులలోగూడ వడ్రంగులు, కమ్మరవారు, కంసాలీలు, దర్జీలు, వర్తకులు, ఏలబడులు వేరగూడను. చర్మకారకవృత్తి అకుంఠితయుత (ఆదిహిందువులలో కొందరు) ప్రవేశించియుండెను. కానిఇప్పుడీపనిని ఇతరులుగూడ నవలంబించి పెద్దకార్ఖానాలనుబెట్టుకొని అగ్రజాతివారుకూడ లాభమునుబడయుచున్నారు. కనుకమనవారు వీలున్నంతవరకన్ని వృత్తులలో ప్రవేశించిననేగాని ఆర్థికాభ్యుదయమునకు మార్గమేర్పడజాలదు. ఇట్టిఅవకాశములను ప్రభుత్వమువారు కల్పించవలెను. పేద్దవిదేశల్లియైనను బిడ్డకుపాలియ్యదుకదా! మనము మనపరిస్థితులనుగుతించిఆలోచించి మొరపెట్టుకొనినచో దయామయులగు ప్రభుత్వమువారు తప్పక తోడ్పడగలరు.

వెట్టిచాకిరి

వెట్టిచాకిరినివారించుటకు దయామయులగు ప్రభువుగారు ఫర్మానుజారీచేసినారు, ఈవిషయమునుగురించి వివరముగానిజాంరాష్ట్రాంధ్రుల పురోభివృద్ధికై కృషిసల్పుచున్న కేంద్రసంఘమువారు పర్యాలోచనముజరిపి ఆలపుచు కొకపుస్తకమును ప్రకటించియున్నారు. దానిలోనున్న సంగతులను మనవారందరు గ్రహించి అప్రకారము నడుచుకొనవలెను. ప్రతిఫలమునకుండనీపనిచెయనుచేయించుట కఠినకారమునేరము. ఇట్లు అచ్చుప్రచారించబడినను పల్లెలలోనుండుమనవారికి తెలియకపోవుటచేత ఇంకనుకొన్నిచోట్ల వెట్టిచాకిరిజరుగుచునే యున్నది. ప్రభుత్వము వారిదృష్టికిరాకున్నచో వారేమిచేయగలరు? ఇలాకాలవానాములుగూడ గ్రామములనుఅబాదుచేయునప్పుడుగ్రామమున స్థిరనివాసమేర్పరుచుకొన్నయొకయబడినవిగాని వెట్టిచాకిరికొరకుగాదని స్పష్టీకరింపబడినది.


ఆత్మగౌరవము

ఆత్మగౌరవమును మనవారికే మరచియున్నారు మనముగూడ మనుష్యులమేయన్న విషయము జ్ఞప్తియేలేదు. ఇతరులుమనలను గౌరవముగాపిలుచుటలేదునరికదా, మనవారుగూడ తమ్మునుతామే అగౌరవ సూచకముగా చెప్పుకొనెదరు. „ఎవడురా అక్కడ" అని పలుకరించగానే మనవారు నేను „రామిగాన్ని, నీగులాపొన్ని, నీబాంచెను లచ్చిగాడిని, అనిబదులుపలుకుచున్నారు. సర్కారీకాగితములలోను, కోర్టువ్యవహారములందును „గాడు, అనుపదప్రయోగము సర్వసాధారణమైపోయినది దీనినిమనము నిరసించుటకు ధైర్యముతో బూనుకొనవలెను. అగౌరవముగపిలుచునంతవరకు బదులుపలుకవలదు. ఈపద్ధతినవలంబించినచో క్రమముగా నీయలవాటు సమసిపోవును.

ఆదిహిందువులజనసంఖ్య యీరాష్ట్రములో ౨౪,ౕ౩, ౭౩౦. ఇంతగొప్పసంఖ్యగలసంఘాభివృద్ధికెంతశ్రమయినకృషిసల్పవలెనో వేరేమనవిచేయవలసిన అవసరములేదు, గ్రామములోవిప్రచారమునిమిత్తము ప్రత్యేకసంఘము నొకదానిస్థాపించిన యువకులు యీకార్యమునకై నడుముకట్టవలెనని ప్రార్థించుచున్నాను.

రాజకీయోద్యోగములలోను, విద్యార్థివేతనములందును మావారికెక్కువశాతప్రకారములభ్యమగునట్లు విశేషసౌకర్యముల నేర్పరచిననేగాని మేము ముందుకు రాజాలము. యీవిషయమును గురించిమనము సవినయముగవిజ్ఞప్తి నిప్రభుత్వము వారికందజేయవలసియున్నది. ప్రస్తుతము మనయెడవారుజూపుచున్న అభిమానమునకు ఋణపడియున్నాము. ప్రత్యేకమయినసౌకర్యములు హక్కులు గలిగించెదమనిప్రకటించబడినకొన్నివిమానసంఘంలోనివనము క్షమించుమాతనోత్సాహంకలుగజాలదు. ఇట్టిపట్టువిడ్డప్రభుత్వానందమే పనిచేయుచున్నవిశ్వాసం గలదు.

సిలోనులో మలేరియా అనుభవించినవారికి క్వైనాతో నమ్మకము పోయినది



గోల్డుమెడలు

౧౯౩౪ వ సంవత్సరపు ఎచ్. ఓ. ఎచ్. ట్రేడుకమిటీవారు అమీనాప్ స్పెసిఫిక్సుకు గాను యిచ్చిన మొదటితరగతి విలువ పతకము.

హైదరాబాదు మునిసిపాలిటి

ఆరోగ్యాధికారులు అమీనా అంటిమలేరియా గోలీలను పంచిపెట్టి, ఉపయోగించి చూచినారు. మంచిగా పనిచేసినవి.

మునిసిపల్ కమిషనరుకుబదులు

అష్రఫ్ నవాజ్ జింగ్

సిలోనునుండి మలేరియా అంతకంతకు తగ్గుటపోయి ఆకస్మికముగా హెచ్చుటకు ప్రారంభమైనదని వార్త చేరినది. పోయిన మలేరియా జ్వరల మరలవచ్చుచుండుటచే రోగులకు క్వైనాలో విశ్వాసము పోవుచున్నది.

(౧౯-౧-౩౫ నాటి 'టైమ్సు ఆఫ్ ఇండియా')

అమీనా అంటిమలేరియా గోలీలు

దీర్ఘకాలము బాధించు ఏరుసజ్వరములు, విషువత్ కాచుజ్వరములు--వీటిలో యెన్నిరకములుకలవో అన్నిరకములను అమీనాఅంటిమలేరియా గోలీలు నయముచేయును. ఈగోలీలు తప్పకనయము చేయును. వాటివలన కలుగుఫలితము స్థిరమైనదనిరుజువుచేయబడినది. ఎప్పటికిని ఒకసీసా దగ్గరవుంచుకొనుము.

ఈప్రత్యేకౌషధములో గురాంచాయక్స్ట్రాక్టు, చిరెటాయక్స్ట్రాక్టు, ఖాక్సిల్ యక్స్ట్రాక్టు, కార్డామోమిసెనా, సింకోనారబ్, కార్డు, యింకను యితర నిర్దోషములైన ఔషధులు చేర్చబడినవి.

ఆర్సెనిక్, స్ట్రిక్నైను, అకోనైటు మొదలగునవి దీనిలోచేరలేదు. క్వైనావల్ల చెవులుపోకల్గుటతప్పని సరియైనపుడు యీమాత్రలు మిక్కిలి ప్రయోజనకరములు. స్త్రీలుగర్భవతులుగనున్నపుడు గాని ఋతుసంబంధదోషములు గల్గియున్నపుడుగాని యీమాత్రలవాడవచ్చును. శిశువులకు బాలురకుకూడ వీనినివాడుటవల్ల ప్రమాదములేకుండుటయేగాక లాభముగలదు,



ఉచితముగా నమూనాకై వ్రాయుడు

డాక్టరులు, ఫ్యాక్టరీలు, ధర్మసంస్థలవారికి ౧౦౦ గోలీలనమూనాలు ఉచితముగా పంపబడును. టప్పాచార్జీలకుగాను ఏ. అమీన్ అండుకో, బొంబాయి 3 అను అడ్రసుకు ౨ అణాల టిక్కట్లు పంపుడు.

౧౦౦ గోలీలుగలవు.

సీసాఒకటింటికి రూ ౧॥.

(ప్యాకింగుచార్జీ, టప్పాచార్జీలువేరే)

ఒక్కసారిగా అంతకంటెయెక్కువ సీసాలు కొన్నకొనువారిపై ప్యాకింగు టప్పాచార్జీలు పడవు.

ఏవిషయమున జూచినను యిది క్వైనాకంటె మంచి ఫలితము నిచ్చునది

ఈ ప్రశంసా పత్రములను, శిఫారసుజాబులను చదువుడు

అంటిమలేరియా గుళికల సర్టిఫికేటు

మ. ఘ. ర. నిజాం రాష్ట్రముయొక్క ఉస్మానియా విశ్వవిద్యాలయపు వ్యాపరచన, తర్జుమాల శాఖనుండి వచ్చినది.

తారీఖు ౩ ఫర్వర్దీ ౧౩౪౩ ఫస్లీ.

శ్రీ ఏ. మహారాజుడుము.

అమీన్ సాహెబ్ గారి అంటిమలేరియా గుళికలను నేనే స్వయముగ వాడిచూచినాను. నాయింటిలో కొందరికిని వాడినాను. ఇట్లు నేను స్వయముగా పరీక్ష చేసి చూచినతర్వాత, మలేరియాజ్వరమును పోగొట్టుటయందు ఈమాత్రలు క్వైనాకంటెను ఎక్కువగుణమిచ్చునవని నేను చెప్పగలుగుచున్నాను. ఈమాత్రలయొక్క గుణములలో అన్నిటికంటె గొప్పదేమనగా అవి క్వైనావలెగనేయు దుష్ఫలితములను ఎంతమాత్రము కలుగజేయవు. నోరెండుకొనిపోవునట్లుచేయుట, చెవులలోశబ్దము, వికారము మొదలగు దుర్గుణములు క్వైనావలె గలవు.

దస్తఖతు—ఏ. హాదీ
వ్యాసరచన తర్జుమాలశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయము,
హైదరాబాదు-దక్కను.

ఇంటర్నేషనల్ కంపెనీడైరెక్టరు, యస్. ఏ. శాస్త్రిగారు

హైదరాబాదు-దక్కను
౫ ఫిబ్రవరి 1934

కొన్నినెలలక్రిందట నేనుఎక్కువ మలేరియాజ్వరముచే పడకబట్టియున్నప్పుడుహామీద్ అహమద్ గారు నాకు అమీనా గారి అంటిమలేరియాగుళికల ప్యాకెట్టు కొకదానిని దయతో నిచ్చిరి. నేనుగుళికలను వాడితిని. ఆదేమియాశ్చర్యమో ఆనాటి సాయంకాలమునకే జ్వరము తగ్గిపోయెను. నేనుగుళికలను నాబిడ్డలకును, కొందఱుమిత్రులకును నిచ్చితిని. అన్నిసందర్భములలోను ఆగుళికల చాల ఉపయోగకారులుగ కనబడెను. ఈమందును నిర్భయముగ వాడవచ్చుననియు, ఈగుళికలను పుచ్చుకొనవలసినంతకంటె యెక్కువపుచ్చుకొనినను క్వైనాపుచ్చుకొనినప్పుడువలె రోగికి చెడుఫలితమేమియు కలుగదనియు తెలిసికొనుటకు సంతోషమగుచున్నది.

అట్టి ఉపయోగకరమగు భారతదేశీయౌషధమును తయారుచేసిన ఏ. అమీన్ కంపెని అండుకో, బొంబాయివారిని నేను హృదయపూర్వకముగా అభినందించుచున్నాను. ఈమందు మానవులకు మలేరియావ్యాధి రాకుండచేయుటకు గొప్ప వరప్రసాదముగ నుండగలదని నమ్ముచున్నాను.

దస్తఖతు/—యస్. ఏ. శాస్త్రి

౫ ఫర్వర్దీ ౧౩౪౩ ఫసలీ హైదరాబాదు (దక్కను)

నేను అంటిమలేరియా మాత్రలను నానౌకరులలో ఒకరిచేతను, నా బంధువులలో ఒకరిచేతను ఉపయోగించునట్లు చేసితిని.

ఇద్దరికిని మేలుఆయినది, ఈమాత్రలు మలేరియా జ్వరములో తప్పక మంచిగుణము నిచ్చును. అందులో సింకోనా కలిసియున్నను, అందులో దానిగుణములు చాలవరకు శుద్ధిచేయబడినవి. కాబట్టి భయములేదు.

దస్తఖతు/—మహమ్మద్ ఖాదర్
హకీం, యూనాని డిస్పెన్సరీ

మ. ఘ. ర. నిజాం ప్రభుత్వమువారి హైపరం యూనాని దవాఖానా శాఖనుండి వచ్చినది
తేది ౩ ఫర్వర్దీ ౧౩౪౩ ఫసలీ

ఇందువలన సమస్త యిమ్మట యేమనగా అంటి మలేరియాగుళికలు రోగులకే ఉపయోగింపబడెను. చాలా మందికి తక్షణ లాభముకలిగెను. ఈగుళికలను కనిపెట్టినవారు ప్రశంసార్హులు. ఇవి వాడవలసిన పరిమాణమును తగ్గించి నిర్ణయించుట మంచిది.

దస్తఖతు/ హకీం తెమీం, షఫాఖానా.

శాస్త్రిపురము
హైదరాబాదు (దక్కను)
౧ ఫిబ్రవరి ౧౯౩౪

నేను అమీనాగారి అంటి మలేరియా గుళికలను మలేరియానివారణకై శిశువులకును పెద్దవారికినికూడ ఉపయోగించి చూచినాను.

ఆగుళికలను ఉపయోగించి చూచుటవలన నాకు మొత్తముమీద కలిగిన అభిప్రాయ మేమనగా అవి అప్పుడప్పుడు వచ్చు జ్వరములు ప్రారంభదశలో నున్నప్పుడు వాటినిరాకుండ నివారణచేయుటలో మంచిపని చేయును.

దస్తఖతు/—మక్సూద్ అలీఖాన్
జిల్లాల వైద్యశాలల డైరక్టరు
మ. ఘ. ఏ. నిజాం ప్రభుత్వము.

యూనాని దవాఖానాశాఖ హారిబావులీ,
మ. ఘ. ర. నిజాంప్రభుత్వము

నెం. ౧౮౯ తారీఖు ౩ ఫర్వర్దీ ౧౩౪౩ ఫసలీ

ఇందువలన యివ్వబడునది ఏమనగా ఏ. అమీనుకంపెనీవారి అంటిమలేరియాగుళికలు మలబద్ధకము నివారణమైనదిమ్మట రోగులచే ఉపయోగించబడినవి. యివి ప్రత్యేకముగా లాభకరమాలని కనపడినవి. అంతే.

దస్తఖతు/— మహమ్మద్ ఫఖ్రుద్దీన్ ఖాన్
ఇన్స్పెక్టర్ షఫాఖానా
(యూనాని, హారిబావులీ)
మ. ఘ. ర. నిజాంప్రభుత్వము.

ఏ. అమీన్ అండుకో

౧౧౮, ఫ్రీరోడ్డు, కార్నాక్ బందర్, బొంబాయి 3,

టెలిఫోనునెం., ౨౦౭౧౧, ౪౨౭౪౯

టెలిగ్రాం అంటిక్వినిన్

బ్రాంచి:—యక్సెల్సియర్ బిల్డింగు, హైదరాబాదు, (దక్కన్)

ప్రతాపరుద్ర గ్రంథాలయ వార్షికోత్సవము

నిజామాబాదు దక్కన్ లోని ప్రతాపరుద్ర గ్రంథాలయవార్షికోత్సవము (తేదీ ౨౯-౪-౪౩ మొదలు ౨౯-౪-౪౪ వరకు) తేది ౩౧-౬-౪౪ఫ. రోజు శుక్రవారము శ్రీయుత పండిత బి. కేశవరావుగారి అధ్యక్షతక్రింద శ్రీ రుక్మారెడ్డిగారి గృహమునజరుపబడెను. నియమితవేళకు సుమారు రెండువందల జనులువిచ్చేసిరి. వారిలో ముఖ్యముగా శ్రీ పప్పుకిషన్ రావుగారు వకీలు, శ్రీనివాస్ రావుగారు, రామకిషన్ రావుగారు వకీలు, శ్రీ ఠాకుర్ సంపు సింగ్ గారును ప్లీడర్, శ్రీ చినందరావుగారు వకీలు, ఫరూబుఖుషా సేదారు, మొదలగువారు యుండిరి.

వార్షికోత్సవప్రారంభమున శ్రీ నాగభూషణరావుగారు ప్రార్థనచేసిరి. తర్వాత ముందటిసంవత్సరముకొరకు కార్యనిర్వాహకసభ్యుల ఏర్పాటు ఈ క్రిందివిధముగా జరిగెను.

అధ్యక్షులు	శ్రీ రుక్మారెడ్డిగారు వకీలు
ఉపాధ్యక్షులు	,, వి.ఎస్. ఆచార్యగారు
కార్యదర్శి	,, నారాయణరెడ్డిగారు వకీలు
సహాయకార్యదర్శి	,, ఎన్. గంగారెడ్డిగారు
కోశాధ్యక్షులు	,, ఏ. హన్మంతరావుగారు

కార్యనిర్వాహక సభ్యులు

౧. శ్రీ నృసింహారావుగారు
౨. ,, నర్సింహారావుగారు
౩. ,, డా. దశరథముగారు
౪. ,, దుర్గాచలంగారు
౫. ,, బాలకృష్ణనాయుడుగారు
౬. ,, సత్యనారాయణగారు
౭. ,, వెంకటేశ్వరరావుగారు
౮. ,, శంకరసింగు గారు
౯. ,, రామలింగముగారు
౧౦. ,, రాజరెడ్డి వకీలుగారు
౧౧. ,, గంగాధర్ గారు.

శ్రీ. ఎన్. గంగారెడ్డిగారు తేది ౨౯-౪-౪౩ఫ మొదలు ౨౯-౪-౪౪ఫ. కార్యనివేదికను చదివిరి.

శ్రీ బి. కేశవరావుగారు అధ్యక్షులు గ్రంథాలయాభివృద్ధి విషయమై ఉపన్యసించిరి.

శ్రీరుక్మారెడ్డివకీలుగారు వచ్చినమహాశయులలో గొప్ప గొప్పవారికిన్ని అధ్యక్షునకిని పుష్పహారములువేసి వారికి కృతజ్ఞతావందనములర్పించిరి.

వచ్చినమహాశయులకు ,,టీ'' తాంబూలాదు లొసగబడెను. తదనంతరము ఫోటో తీయించబడెను.

ఈవిధముగా గ్రంథాలయ వార్షికోత్సవము మహాగొప్పగా జరుపబడెను.

ఇట్లు
ఎన్. గంగారెడ్డి
సహాయకార్యదర్శి.
ప్రతాపరుద్ర గ్రంథాలయము.
నిజామాబాదు (దక్కన్)

తేది ౧౦-౭-౪౪ఫ.
నిజామాబాదు (దక్కన్)

క్రొత్తఒరిస్సా శాసనసభ

అంధ్రులకు ప్రత్యేక నియోజకవర్గము

క్రొత్తఒరిస్సా రాష్ట్రము నిర్మించుటకు ప్రభుత్వమువారు తీర్మానించుటచే, అక్కడనియోజకవర్గములను యిపుడున్నట్లుగాక మార్పవలసివచ్చినది. మార్పులను ఆలోచించుటకు నియుక్తమైనకమిటీవారు పరిష్కరించవలసి వచ్చిన ఒకసమస్య అంధ్రులకు ప్రత్యేక ప్రాతినిధ్యము. ఈకమిటీలో మద్రాసు ప్రభుత్వపక్షమున ఒక ప్రతినిధియు ఒరియాల తరపున కొందరు ప్రతినిధులును, అంధ్రులతరపున ఒకప్రతినిధియు గలరు. అంధ్రులే యెక్కువయున్న కొన్ని తాలూకాలను ఒరియాలుయెక్కువగాగల కొన్ని కొన్ని ప్రాంతములతోచేరి రెండు నియోజకవర్గముల నేర్పరచవలెనని ఒకసూచన కమిటీవారికి చేయబడగా అంధ్రప్రతినిధి ఎదిర్చెను. అట్లుచేసినచో అంధ్రులు ఒక్కరు గూడాశాసనసభయందున్నకొనబడకుండుట సంభవించునని వారు చెప్పిరి. కాబట్టిఅంధ్రులు యెక్కువగానుండు ప్రదేశమునంతయు నొకటిక్కువజేస్సి అంధ్రులకు నియోజకవర్గమేర్పరుచుట మంచిదనివారుచెప్పిరి. ఒరియాలు యిందుకు ఒప్పుకొనలేదు. కాని అధ్యక్షులు అంధ్రప్రతినిధిచెప్పినది న్యాయమని ఒప్పుకొనవలెనని కమిటీవారు ,,ఒరిస్సారాష్ట్ర'' శాసనసభకు ఆంధ్రప్రతినిధి బంపుకొనుటకై అధికసంఖ్యాకులుగల నియోజకము నుబడయుటకు అంధ్రులకుహక్కుగలదని గుర్తించిరి.

అనువంశి కాయుర్వేద సంఘము

గుంటూరునందు సమావేశమైన అ. భా. అనువంశి కాయుర్వేదసభయందు ఆమోదింపబడిన తీర్మానములలో క్రింది ముఖ్యతీర్మానములు గలవు.

వెనుకటి నిబంధనావళిలో 'ది హెరిడిటరీ ఆయుర్వేదిక్ లీగు' అనియున్న పేరుమార్చి యికనుండి ఆల్ యిండియా హెరిడిటరీ ఆయుర్వేదిక్ డాక్టర్సు లీగు అను పేరుతో వ్యవహరించుటకు తీర్మానించిరి.

ఆల్ యిండియా సంఘము పక్షమున జరుపబడునవి యగు టకలపరీక్షలు యీసంఘమునజేరినసభ్యులు భాషాభేదములననుసరించి యాయాదేశభాషలన్నిటిలోను జరుప్రమంచవలెనని కోరుచు తీర్మానించిరి.

ఈసంఘసభ్యత్వప్రచారమును సర్వజనులుచేయుటకు అందుకొరకులో లేనందున పత్రికలేకుండా రూపాయియును విధించి మరియొకతరగతిసభ్యత్వప్రచారముకూడా తాత్కాలికముగ నేర్పరచుటకు తీర్మానించిరి.

ప్రస్తుతము గవర్నమెంటువారిచే కామీషన్ చేయబడి నయిప్పటికి సెంట్రలు బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసన్ రద్దుపరచుటకొరకు కోరుచున్నట్టి వారిని ప్రత్యేకముగా అభినందించుచు పరిభ్రమించుచున్నారిని ఈసభవారు కోరుచున్నారు.

ఈపైతీర్మానములు అమోదించినతరువాత కాంగ్రెసు ప్రముఖులగు శ్రీయుత గొల్లపూడి సీతారామశాస్త్రి, మద్దివెంకటరంగయ్యగార్లు సభకువచ్చి గ్రామములందు చేయవలసిన చేతిపనులగురించి పల్లెటూరి వైద్యులు నడుపవలసిన పద్ధతులగురించి బోధించిరి. బీదలకొరకు ఉపయోగపడునట్లు మందులను ద్యులుతయారుచేయవలెననియు, మహాత్మాగాంధిగారు మొదలుపెట్టినయీ గ్రామసౌభాగ్యసంఘములకు సహాయము చేయవలెననియు ఈజిల్లాయందు ఏర్పడిన సంఘమునకు భాగస్తులుగా చేరవలెననియు కోరుచు మాట్లాడిరి. అంతటితో సభ విసర్జించబడెను.

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాధ	0-1-0
చారుమినారు	0-1-0
పంచముల చరిత్ర	0-8-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కార్డు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు „	2-0-0

నోటు:—హిందువులపండుగల పత్రికలు ఖర్చైపోయినవి.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy